రిపోర్టర్లు కావలెను

తొలి సమయం

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...

9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



# దిన పత్రిక తొలి సమయం

వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 234 శుక్రవారం 05-09-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-




2లో

## రేప్ కేసులో 20ఏళ్ల జైలు శిక్ష



2లో

## గణేష్ నిమజ్జనానికి 30వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు..

### ప్రజలను అన్ని విధాల

# ఆదుకుంటాం



**హైదరాబాద్ :** 100 ఏళ్ళలో రాని భారీ వరద వచ్చింది... ప్రజలను సంపూర్ణంగా ఆదుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం కామారెడ్డి జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. గురువారం కామారెడ్డి జిల్లా పర్యటన నిమిత్తం తాడ్వాయి మండలం ఎర్రపహెడ్ హెలిప్యాడ్ కు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందానికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జిల్లా ప్రత్యేక అధికారి రాజీవ్ గాంధీ హన్మంతు, కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఘనంగా స్వాగతం పలికారు. పర్యటనలో ముఖ్యమంత్రి వెంట మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పాల్గొన్నారు.

2



## మా బంధం దౌత్యానికి మించినది: సింగపూర్‌పై మోదీ కీలక వ్యాఖ్యలు

- ఏఐ, గ్రీన్ షిప్పింగ్ వంటి భవిష్యత్ రంగాల్లో సహకారం
- చెన్నైలో సింగపూర్ సహకారంతో నైపుణ్యాభివృద్ధి కేంద్రం
- వాణిజ్య ఒప్పందాల సమీక్షకు ఇరు దేశాల నిర్ణయం
- యూపీఐ-పేనౌ అనుసంధానంలో చేరిన మరో 13 భారత బ్యాంకులు

భారత్, సింగపూర్ మధ్య సంబంధాలు కేవలం దౌత్యపరమైన అంశాలకే పరిమితం కాదని, ఇరు దేశాల భాగస్వామ్యం సాంప్రదాయ రంగాలను దాటి అత్యాధునిక సాంకేతిక రంగాల వైపు శరవేగంగా విస్తరిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో కలిసి గురువారం న్యూఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు పరస్పర ప్రయోజనాలే లక్ష్యంగా, శాంతి, శ్రేయస్సు అనే ఉమ్మడి దార్శనికతతో ముందుకు సాగుతున్నాయని మోదీ అన్నారు.సింగపూర్ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత లారెన్స్ వాంగ్ భారత్‌లో పర్యటించడం ఇదే మొదటిసారి. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 60 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ పర్యటనకు మరింత ప్రాధాన్యత లభించింది. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, "భారత్ 'యాక్ట్ ఈస్ట్' విధానంలో సింగపూర్ ఒక కీలకమైన స్తంభం లాంటిది. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి,

మిగతా 2లో

## రాష్ట్రంలో పలు జిల్లాల్లో నాలుగు రోజుల పాటు వర్షాలు



2



2లో

## ఇంకెన్నాళ్లు బిఆర్ఎస్‌కు దోచిపెడతారు:బండి సంజయ్



### ప్రాంతీయా పార్టీల అధి నేతలకులేని

# "కెసిఆర్ ఆవలక్షణాలు"

2



### వ్యవస్తలతో చెలగాటమాడిన కేసీఆర్

"దేశం లో ఏర్పడిన అన్ని ప్రాంతీయ పార్టీలకు మౌలిక సిదాంతాలు ఉన్నాయి. లక్ష్యాలు, చారిత్రక సజీవ సాక్ష్యాలు ఉన్నాయి, అవి వాటిచుట్టే తిరుగుతూ. జాతీయ పార్టీలతో కొట్లాడుతూ మనుగడను కోల్పోకుండా, ఆదినాయకులు దిశా నిర్దేశనం చేస్తున్నారు. టీడీపీ,జెడియూ లాంటి ప్రాధాన ప్రాంతీయ పార్టీలు ఎన్డీఏ కూటమికి వెన్నెముక పాత్రను పోషిస్తున్నాయి. కొన్ని దశాబ్దాలుగా కొన సాగుతున్న ఆ పార్టీల నేతల్లో లేని వికృత అవలక్షణాలు, ప్రజాస్వామిక, అహంకార, నియంతృత్వ, స్వార్థపూరిత దుర్లక్షణాలు కెసిఆర్ లో ఉన్నాయి, రాష్ట్ర ఆవిర్భావ పునాది సూత్రాన్ని, అమర వీరుల పోరాట త్యాగాలు జ్ఞాపకాల తడి అరక గాలికి వొదిలారనే అపవాదు, కెసిఆర్ కు బి ఆర్ ఎస్ కు శాపంగా మారింది. ఒక అవకాశవాద ధోరణితో ఫక్తు రాజకీయం పేరున ఉద్యమకేంద్రాలు, ప్రొఫెసర్ లను మాటకు సలహాలకు చోటివ్వకుండా. కరివేపాకుచందం చేసారు. వ్యవస్టలను జేబు సంస్థలుగా భావించారనే భావన వెనుక కాళేశ్వరం తంతు ఒక నిదర్శనంగా నిలుస్తోంది. రెండు జాతీయ పార్టీల నడుమ కొట్టు మిట్టడుతూ.. ఆయన భవితవ్యం జైల్లోనా! రాజకీయాల్లోనా! అనే సందిగ్ధంలో ఉన్నది"

## పంజాబ్ లో వరద బీభత్సం: 37 మంది మృతి



%ఛండీగఢ్: పంజాబ్‌లో వరద బీభత్సం సృష్టించింది. భారీ వర్షాలు కురవడంతో నదులు, కాలువలు ప్రమాదస్థాయిని దాటి ప్రవహించాయి. వరదలో కొట్టుకొనిపోయి ఇప్పటివరకు 37 మంది మృతి చెందారు. పంజాబ్ పలు గ్రామాలు నీళ్లలో మునిగిపోయాయి. రహదారులన్నీ జలమయంగా మారాయి. పశువులు వరదలలో కొట్టుకొనిపోయి వందల సంఖ్యలో చనిపోయి ఉంటాయని స్థానిక మీడియా వెల్లడించింది. పంజాబ్‌లో 37 ఏళ్ల తర్వాత భారీ వర్షపాతం నమోదైంది. 23 జిల్లాల్లో 1.75 లక్షల హెక్టార్ల పంట నష్టం జరిగింది. పంజాబ్ ప్రభుత్వం రూ.71 కోట్ల తక్షణ సాయం ప్రకటించింది.

# ప్రజలను అన్ని విధాల ఆదుకుంటాం

కామారెడ్డి జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలతో లింగంపేట్ మండలంలో దెబ్బతిన్న లింగంపల్లి కురుదు బ్రిడ్జి, బుడిగిడ గ్రామంలోని దెబ్బతిన్న పంట పొలాలను కామారెడ్డి పట్టణం జి ఆర్ కాలనీ లో దెబ్బతిన్న రోడ్లు, ముంపుకు గురైన భవనాలను సీఎం పరిశీలించారు. జి ఆర్ కాలనీలో వరద ప్రవాహం వల్ల దెబ్బతిన్న 100 కుటుంబాలకు 11 వేల 500 రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించినట్లు అధికారులు వివరించారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, వరదల సమయంలో ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లడం వల్ల ప్రాణ నష్టం తగ్గిందని సీఎం తెలిపారు. కామారెడ్డి ప్రాంతంలో ప్రజా ప్రతినిధులు సమస్య రాగానే అందుబాటులోకి రావడం వల్ల నష్టం తగ్గిందని అన్నారు. వరద ముప్పు రాగానే ఇంచార్జ్ మంత్రివర్యులు సీతక్క, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే ఎంపీ ఇతర ప్రజాప్రతినిధులు నీటిపారుదల రెవెన్యూ, పోలీస్ , ఆర్%డ%బీ పంచాయతీరాజ్ వివిధ శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రజలను ఆదుకునేందుకు కృషి చేశామని అన్నారు.కామారెడ్డి పట్టణంలో ముంపుకు గురైన ప్రాంతాల ప్రజలకు జరిగిన నష్టం మరోసారి రాకుండా శాశ్వత పరిష్కారం ఆలోచించాలని ముఖ్యమంత్రి కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం 100 శాతం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు.ప్రైవేట్ పాఠశాలలు చదివే పిల్లలు కూడా వరదల వల్ల పుస్తకాలు కోల్పోయారని కలెక్టరేట్ నిధుల నుంచి వెంటనే మంజూరు చేయాలని అన్నారు. వరద బాధితుల సహాయార్థం స్థానికంగా ఉన్న పరిశ్రమలతో మాట్లాడి సిఎస్ఆర్ నిధులను సమర్ధనీయంగా వినియోగించాలని సీఎం సూచించారు. కామారెడ్డి నియోజకవర్గాన్ని కొడంగల్ స్థాయిలో అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజల కష్టాలలో అండగా ఉండేందుకు తాను ముందు ఉంటానని అన్నారు. 103 సంవత్సరాల క్రితం 23 లక్షలతో నిర్మించిన పోచారం ప్రాజెక్టు భారీ వరదలను తట్టుకొని దృఢంగా ఉందని అన్నారు.వరదల వల్ల తెగిపోయిన రోడ్లు బ్రిడ్జి లను మరమ్మత్తు వేగవంతంగా పూర్తి చేస్తామని అన్నారు. వరదల వల్ల ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు అందించాలని అన్నారు. వరదల వల్ల ప్రాణాలు కోల్పోయిన బాధితుల కుటుంబాలకు వెంటనే ఐదు లక్షల నష్టపరిహారం విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. పశు సంపద నష్టపోయిన రైతులకు కూడా పరిహారం అందించాలని, ఇండ్లలోకి నీళ్లు వచ్చిన వారికి పరిహారం అందేలా చూడాలని, జిల్లా కలెక్టర్ స్వయంగా కాలనీలను తనిఖీ చేస్తూ ఎవరు మిస్ కాకుండా అందరికీ పరిహారం అందించాలని అన్నారు. లింగంపేట్ మండలంలో ఆర్%డ%బీ వంతెన తాత్కాలిక మరమ్మత్తులతో సరిపెట్టకుండా బ్రిడ్జి నిర్మాణానికి పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా బ్రిడ్జి కమ్ బ్యారేజ్ లేదా బ్రిడ్జి కమ్ చెక్ డ్యాం తరహాలో నిర్మించేందుకు సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని, పూర్తి స్థాయి అంచనాలతో బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదన సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు.100 సంవత్సరాల్లో రానంత భారీ వరద వచ్చిందని, ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో ప్రజలను పూర్తిస్థాయిలో ఆదుకుంటామని అన్నారు. వరదల వల్ల పంట పొలాల్లోకి వచ్చిన ఇసుక మీటలు తొలగిస్తామని, వరద నష్టం పై అధికారులు అంచనా సమర్పించిన వెంటనే పంట పొలాలకు నష్టపరిహారం అందజేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.నిజామాబాద్ ఇంచార్జి మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ,ప్రజల కష్టాలలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నేడు కామారెడ్డిలో పర్యటిస్తున్నారని తెలిపారు.ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ, తక్కువ సమయంలో భారీ వర్షం కురవడం వల్ల ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చాయని, ప్రభుత్వం అలర్ట్ చేసిన వెంటనే అధికారులు, నాయకులు కలిసికట్టుగా పని. చేయడం వల్ల 300 పైగా ప్రజల ప్రాణాలు కాపాడ గలిగామని అన్నారు. హైవే దెబ్బ తినడం వల్ల ఇబ్బందులు పడిన ఇతర రాష్ట్రాల ప్రజలకు కూడా ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందించడం జరిగిందని అన్నారు .పిసిసి చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, వరదల సమయంలో ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ప్రజలను ఆదుకున్నామని అన్నారు. వాతావరణ పరిస్థితుల కారణంగా గతంలో రాలేకపోయామని , పోచారం, నిజం సాగర్ ప్రాజెక్టు వరద ఉధృతి ఎప్పటికప్పుడు పరిశీలించి చర్యలు చేపట్టామని అన్నారు.

జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ మాట్లాడుతూ, వరదల వల్ల కామారెడ్డి జిల్లా లో తీవ్ర నష్టం జరిగిందని , ముఖ్యమంత్రి వెంటనే అధికార యంత్రాంగం అప్రమత్తం చేసి ప్రజల కష్టాల తొలగించేందుకు చర్యలు చేపట్టారని, దీని కోసం కృషి చేసిన అధికారులకు అభినందనలు తెలిపారు.కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ, వరదల సమయంలో అధికారులు బాగా పని చేసి ప్రజల ప్రాణాల సంరక్షించారన్నారు, కామారెడ్డి ప్రజలలో ఆత్మస్థైర్యం నింపేందుకు ముఖ్యమంత్రి పర్యటించడం చాలా సంతోషంగా ఉందని, ఇక్కడే సమస్యలను శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే కోరారు. వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు బ్రిడ్జి మరమ్మత్తు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన కోరారు.ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర ఉన్నతాధికారు, ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన పంటలు, రహదారులు, గృహాలు, మౌలిక వసతులు తీవ్రంగా దెబ్బతిన్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉండి నష్ట నివారణ చర్యలు వేగవంతంగా చేపట్టారని అభినందించింది వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం సీఎం కామారెడ్డి కలెక్టరేట్ లో మంత్రులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్య మంత్రి మాట్లాడుతూ, ప్రజలకు చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించాలన్నారు. విపత్తు సమయంలో పాలన యంత్రాంగం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద సహాయక చర్యల్లో అధికారులు చూపుతున్న చొరవను అభినందించిన సీఎం, వరద నష్టపరిహారానికి యుద్ధ ప్రాతిపదికన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. నష్టాన్ని శాస్త్రీయంగా అంచనా వేసి పారదర్శక నివేదికలు రూపొందించి కేంద్రానికి పంపాలని సూచించారు. పంటల నష్టం, గృహ నష్టం, రహదారుల దెబ్బతినడం, మౌలిక వసతుల పునరుద్ధరణకు సంబంధించి ఖచ్చితమైన వివరాలు సేకరించాలని జిల్లా కలెక్టర్ కు సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదికలు తయారు చేయాలని, విధుల్లో అలసత్వం కనబరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే పోచారం డ్యామ్ మరమ్మత్తు పనులను శాశ్వత ప్రాతిపదికన చేపట్టాలని సీఎం ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆహారం, త్రాగునీరు, వైద్య సేవలు, పునరావాసం వంటి మౌలిక అవసరాలు తక్షణమే అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమస్యలు వచ్చినప్పుడు మాత్రమే కాకుండా ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండే విధంగా జిల్లా యంత్రాంగం పని చేయాలని సీఎం స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం వరద సహాయంపై ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసి నివేదిక సమర్పించాలని సీఎం సూచించారు, అంతకుముందు జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, జిల్లాలో కురిసిన భారీ వర్షాలు, వరదల వలన జరిగిన నష్టాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఎం ముందు వివరించారు.ఈ సమావేశంలో మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, గౌరవ సలహాదారు షబ్బీర్ అలీ, జిల్లా ప్రత్యేక అధికారి రాజీవగాంధీ హన్మంతు, ఎస్పీ రాజేష్ చంద్ర, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి రమణారెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన పంటలు, రహదారులు, గృహాలు, మౌలిక వసతులు తీవ్రంగా దెబ్బతిన్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉండి నష్ట నివారణ చర్యలు వేగవంతంగా చేపట్టారని అభినందించింది వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం సీఎం కామారెడ్డి కలెక్టరేట్ లో మంత్రులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి మాట్లాడుతూ, ప్రజలకు చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించాలన్నారు. విపత్తు సమయంలో పాలన యంత్రాంగం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద సహాయక చర్యల్లో అధికారులు చూపుతున్న చొరవను అభినందించిన సీఎం, వరద నష్టపరిహారానికి యుద్ధ ప్రాతిపదికన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. నష్టాన్ని శాస్త్రీయంగా అంచనా వేసి పారదర్శక నివేదికలు రూపొందించి కేంద్రానికి పంపాలని సూచించారు. పంటల నష్టం, గృహ నష్టం, రహదారుల దెబ్బతినడం, మౌలిక వసతుల పునరుద్ధరణకు సంబంధించి ఖచ్చితమైన వివరాలు సేకరించాలని జిల్లా కలెక్టర్ కు సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదికలు తయారు చేయాలని, విధుల్లో అలసత్వం కనబరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే పోచారం డ్యామ్ మరమ్మత్తు పనులను శాశ్వత ప్రాతిపదికన చేపట్టాలని సీఎం ఆదేశించారు.

## ప్రాంతీయా పార్టీల అధి నేతలకులేని

# "కెసిఆర్ ఆవలక్షణాలు"



## వ్యవస్తలతో చెలగాటమాడిన కేసీఆర్

**"దేశం లో ఏర్పడిన అన్ని ప్రాంతీయ పార్టీలకు మౌలిక సిదాంతాలు ఉన్నాయి. లక్ష్యాలు, చారిత్రక సజీవ సాక్ష్యాలు ఉన్నాయి, అవి వాటిచుట్టే తిరుగుతూ. జాతీయ పార్టీలతో కొట్లాడుతూ మనుగడను కోల్పోకుండా, ఆదినాయకులు దిశా నిర్దేశనం చేస్తున్నారు. టీడీపీ,జెడియూ లాంటి ప్రాధాన ప్రాంతీయ పార్టీలు ఎన్డీఏ కూటమికి వెన్నెముక పాత్రను పోషిస్తున్నాయి. కొన్ని దశాబ్దాలుగా కొన సాగుతున్న ఆ పార్టీల నేతల్లో లేని వికృత అవలక్షణాలు, ప్రజాస్వామిక, అహంకార, నియంతృత్వ, స్వార్థపూరిత దుర్లక్షణాలు కెసిఆర్ లో ఉన్నాయి, రాష్ట్ర ఆవిర్భావ పునాది సూత్రాన్ని, అమర వీరుల పోరాట త్యాగాలు జ్ఞాపకాల తడి అరక గాలికి వొదిలారనే అపవాదు, కెసిఆర్ కు బి ఆర్ ఎస్ కు శాపంగా మారింది. ఒక అవకాశవాద ధోరణితో ఫక్తు రాజకీయం పేరున ఉద్యమకేంద్రాలు, ప్రొఫెసర్ లను మాటకు సలహాలకు చోటివ్వకుండా. కరివేపాకుచందం చేసారు. వ్యవస్టలను జేబు సంస్థలుగా భావించారనే భావన వెనుక కాళేశ్వరం తంతు ఒక నిదర్శనంగా నిలుస్తోంది. రెండు జాతీయ పార్టీల నడుమ కొట్టు మిట్టడుతూ.. ఆయన భవితవ్యం జైల్లోనా! రాజకీయాల్లోనా! అనే సందిగ్ధంలో ఉన్నది"**

"దేశం లో ఏర్పడిన అన్ని ప్రాంతీయ పార్టీలకు మౌలిక సిదాంతాలు ఉన్నాయి. లక్ష్యాలు, చారిత్రక సజీవ సాక్ష్యాలు ఉన్నాయి, అవి వాటిచుట్టే తిరుగుతూ. జాతీయ పార్టీలతో కొట్లాడుతూ మనుగడను కోల్పోకుండా, ఆదినాయకులు దిశా నిర్దేశనం చేస్తున్నారు. టీడీపీ,జెడియూ లాంటి ప్రాధాన ప్రాంతీయ పార్టీలు ఎన్డీఏ కూటమికి వెన్నెముక పాత్రను పోషిస్తున్నాయి. కొన్ని దశాబ్దాలుగా కొన సాగుతున్న ఆ పార్టీల నేతల్లో లేని వికృత అవలక్షణాలు, ప్రజాస్వామిక, అహంకార, నియంతృత్వ, స్వార్థపూరిత దుర్లక్షణాలు కెసిఆర్ లో ఉన్నాయి, రాష్ట్ర ఆవిర్భావ పునాది సూత్రాన్ని, అమర వీరుల పోరాట త్యాగాలు జ్ఞాపకాల తడి అరక గాలికి వొదిలారనే అపవాదు, కెసిఆర్ కు బి ఆర్ ఎస్ కు శాపంగా మారింది. ఒక అవకాశవాద ధోరణితో ఫక్తు రాజకీయం పేరున ఉద్యమకేంద్రాలు, ప్రొఫెసర్ లను మాటకు సలహాలకు చోటివ్వకుండా. కరివేపాకుచందం చేసారు. వ్యవస్టలను జేబు సంస్థలుగా భావించారనే భావన వెనుక కాళేశ్వరం తంతు ఒక నిదర్శనంగా నిలుస్తోంది. రెండు జాతీయ పార్టీల నడుమ కొట్టు మిట్టడుతూ.. ఆయన భవితవ్యం జైల్లోనా! రాజకీయాల్లోనా! అనే సందిగ్ధంలో ఉన్నది"

**ఎన్డీఏ కూటమి :** ప్రధాన ప్రాంతీయ పార్టీలు జెడియు,టిడిపి లు ఉండగా, ఇండియా కూటమిలో సమాజ్వాది డీఎంకే,తృణమూల్ కాంగ్రెస్ పార్టీలు ప్రాధాన ప్రాంతీయ పార్టీలుగా ఉన్నాయి మొత్త దేశంలో 30కి పైగా ప్రాంతీయ పార్టీలు వాటి వాటి సిద్ధాంతలు, ఆవిర్భావ పునాది సూత్రాలను గాలికి వదలకుండానే మనుగడను సాధిస్తున్నాయి. శివసేన లోక్సత్తా ఎన్సీపీ జేఎంఎం వంటి ప్రాంతీయ పార్టీలు నిలదొక్కుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి వీటి అన్నింటికి భిన్నంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన వెనుక ఉన్న సిద్ధాంతాన్ని,సమస్త పోరాటశక్తులు, ఉక్తిని గాలికి వొదిలిన కెసిఆర్ క్రూరమనస్తత్వం అవకాశవాద ధోరణి సెల్ఫ్ గోల్ నుండి దేశంలోని అన్ని ప్రాంతీయ పార్టీలకు ఒక నేర్పును మాత్రం ఇచ్చింది.

కెసిఆర్ తత్వం గురించి జాతీయ నాయకులు, కాలమిస్టుల, **మహనీయుల అభిప్రాయాలు..**

ఓ సీనియర్ కాలమిస్ట్ ఒకానొక సందర్భంగా కెసిఆర్ పరిపాలన విధానం, ప్రజల్లో వస్తున్న విమర్శలుపై సలహాలు సూచనలు చేసే ప్రయత్నం చేయపోగా... కొట్టిపారేస్తూ మాట్లాడేవారు అని అన్నారు కాలేశ్వరమే అన్ని విమర్శలకు సమాధానం ఇస్తుంది. అనే వారట, దానితో రాష్ట్రరూపు రేఖలే మారిపోతాయి అని అంటుండే వారట. ఫామ్ హౌస్ లో కూర్చొని ఎంతకు బిజెపి గురించి మాట్లాడుకుంటూ జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలనే అలవి కాని కలలు కంటుండేవారట. ఢిల్లీలో బిల్డింగ్ కట్టి ఓ పూజ చేశారట. కాళేశ్వరాన్ని కట్టే ఇంజనీర్లకు ఏమీ తెలియనట్టు, అంతా తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్లు ఉంటాయని, కాళేశ్వరం కట్టిన ఇంజనీర్లకు ఏమీ తెలవదు తను నమ్మిందే వేదంగా భావిస్తారని, ఆయనకు చెప్పారట, విద్యా సాగర్ రావు వంటి అనేక మంది మేధావులు కెసిఆర్ కు ఏమైనా సలహాలు ఇవ్వాలని సాహసించేవారు కాదు, వెరసి కాళేశ్వరం నిర్మాణం ఖర్చుల్లో అవినీతి జరిగింది.అనడానికి ఇంజనీర్ల ఇండ్లలో సోదాల్లో దొరికిన అవినీతి డబ్బే నిదర్శనంగా నిలుస్తుంది.

**కెసిఆర్ ది అంతుచిక్కని మనస్తత్వం:**

కెసిఆర్ తన చుట్టూ ఉన్న, మేధావులను ఆలోచనపరుల్ని లెక్కచేయరు, అతనికి సలహాలు ఇచ్చే అంత వ్యక్తులను జీర్ణించుకోలేరు. తనకు ఎదురవుతారు అనుకున్న వాళ్లందర్నీ అంతు చిక్కకుండా దులిపేసుకున్నారు, ఆ తత్వం కెసిఆర్ కు శాపంగా మారుతుంది. ఆయన గొప్ప మేధావి ఆయన చేతితో ముక్కు రుద్దుకున్నారంటే చాలు ఏదో ఒక కీలకమైన వ్యూహం వేషారన్నమాట.. ఓ మజిలీస్ నేత ఓవైసీ సెంట్రల్ హాలులో అన్నారు అని,ఒకప్పుటి టాక్, తెలంగాణ ఉద్యమ సమయంలోకెసిఆర్ మరియు జయశంకర్ సార్ తో మాట్లాడానికి కాంగ్రెస్ నేతజయరాం రమేష్ వచ్చారు. ఆయనతో జయశంకర్ సార్ మాట్లాడే ప్రయత్నం చేయబోవుగా కెసిఆర్ జోక్యం చేసుకొని ఆగండి మీకేం తెలవదు అని దురుసుగా మాట్లారట! ఇలాంటి అవమానాలు ఆయన చుట్టూ ఉన్న మేధావులు అందరూ కూడా పడి కొన్ని సందర్భంలో నిశ్శబ్దంగా తప్పుకున్నారనే సంఘటనలు ఉన్నాయి.. అయితే జయరాం రమేష్ ఇలాంటి వ్యక్తితో ఎలా తట్టుకుంటున్నారు సార్ అనగా.. సమాధానంగా భౌగోళిక తెలంగాణ రావడం ప్రధానం, అందుకు రాజకీయ సాధనం కేసీఆరే. అందుకు ఆయనను విస్మరించలేము అన్నారు. అయితే ఊహించినట్లుగానే భౌగోళిక తెలంగాణ వచ్చింది, తదుపరి సామాజిక తెలంగాణ దిశ వైపు పడలేదు. అంతిమంగా కెసిఆర్ కు కొన్ని అవలక్షణాలు ఉన్నట్లుగా తెలంగాణ భావిస్తోంది. గూడు కట్టుకున్న స్వార్థం, ఉద్యమం ముసుగులో ఎక్కడ కనిపించని కెసిఆర్ అంతర మనిషి, ప్రజాస్వామిక నియంతృత్వ మోనోపాలి లక్షణం. కెసిఆర్ లో ఉన్నాయి అనడానికి అధికారం కోల్పోయిన సంవత్సరన్నర లోనే ఆయన స్వీయ మన గడకోసం తండ్లాడే ప్రయత్నం స్థితి ఉన్నారు.. కెసిఆర్ వ్యవస్థలతో చెలగాటమాడారు ఇప్పుడు ఆ వ్యవస్థలే కెసిఆర్ తో చెలగాటమాడుతున్నాయి.. భగవద్గీతలో యద్భావన తగ్గతి గా గీతా సారాంశం అన్నట్లుగా.. తను అనుసరించిన రాజకీయ విధానం భావనతోనే తనకు ఈ గతి పట్టింది అని తెలుస్తోంది. బిఆర్ఎస్ భవిష్యత్తు కెసిఆర్ వేసే అడుగులోనే ఉంటుంది.



ఎడిటర్ -వేముల అయోధ్య రాములు

వాస్తవమే గమ్య! గమనం

## రేప్ కేసులో 20ఏళ్ల జైలు శిక్ష

బాలికకు మాయమాటలు చెప్పి అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష, రూ.10వేల జరిమానా విధిస్తూ మేడ్చల్ పోక్సో కోర్టు గురువారం తీర్పు చెప్పింది. ఎపిలోని ఈస్ట్‌గోదావరి జిల్లాకు చెందిన అడ్డాల నాని(28) అల్వాల్‌కు బతుకు దెరువు కోసం వచ్చి కూలీ పనులు చేస్తున్నాడు. తన ఉంటున్న ఇంటికి సమీపంలో ఉంటున్న బాలికతో సన్నిహితంగా మెలిగాడు. ఈ క్రమంలోనే బాలికను నిర్మానుష్య ప్రాంతానికి తీసుకుని వెళ్లి పలుమార్లు అత్యాచారం చేశాడు. ఈ విషయం బాలిక కుటుంబ సభ్యులకు చెప్పడంతో అల్వాల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న అప్పటి ఇన్స్‌స్పెక్టర్ యాదగిరి దర్యాప్తు చేసి కోర్టులో సాక్షాలు సమర్పించారు. వాటిని పరిశీలించి కోర్టు నిందితుడు జైలు శిక్ష, జరిమానా విధించింది.

## అమిత్ షా హైదరాబాద్ పర్యటన రద్దు

కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా హైదరాబాద్ టూర్ షెడ్యూల్ ఫిక్స్ కాగా చివర్లో పర్యటన క్యాన్సిల్ అయ్యింది. ఉప రాష్ట్రపతి ఎన్నిక, ఎంపిలతో భేటీ కారణంగా అమిత్ షా హైదరాబాద్ టూర్ క్యాన్సిల్ చేసుకున్నట్లు సమాచారం. షెడ్యూల్ ప్రకారం 2025, సెప్టెంబర్ 6న ఖైరతాబాద్ బడా గణపతి శోభాయాత్రలో అమిత్ షా పాల్గొనాల్సి ఉంది. అమిత్ షా రాక నేపథ్యంలో ఇప్పటికే పోలీసులు, అధికారులు, బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు కూడా చేశారు. కానీ, సెప్టెంబర్ 9న జరగనున్న రాష్ట్రపతి ఎన్ని క సన్నాహాలు, ఎంపిలతో భేటీ కారణంగా అమిత్ షా హైదరాబాద్ పర్యటనను రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది. అయితే, అమిత్ షా పర్యటన రద్దు వెనక కారణం ఇదేనా లేక మరేదైనా ఉందా అనేది వెల్లడి కావాల్సి ఉంది.

## ఆఫ్ఘనిస్థాన్‌లో 2200కు పెరిగిన భూకంప మృతుల సంఖ్య

ఆఫ్ఘనిస్థాన్‌లో గత వారం సంభవించిన భూకంపం కారణంగా విధ్వంసం అయిన భవనాల నుంచి వందలాది మృతదేహాలను వెలికితీశారు. దీంతో మృతుల సంఖ్య 2200కు పైగా చేరిందని తాలిబాన్ ప్రభుత్వ ప్రతినిధి గురువారం తెలిపారు. ఆదివారం రాత్రి పర్వత ప్రాంతాలు, తూర్పు మారుమూల ప్రాంతాలలోని అనేక ప్రాంతాలను 6.0 తీవ్రతతో కూడిన భూకంపం కుదిపేసింది. దీంతో అనేక గ్రామాలు నేలమట్టమయ్యాయి, శిథిలాల కింద జనాలు చిక్కుకున్నారు. కన్నూర్‌లో ఎక్కువ మరణాలు సంభవించాయి. అక్కడ జనాలు పర్వతాలతో లోతైన నదీ లోయలలో నివసిస్తుంటారు. భూకంప బాధితుల కోసం గుడారాలు వేశాము. ప్రాథమిక, అత్యవసర ఆరోగ్య సేవలు అందిస్తున్నాము' అని కూడా తెలిపారు. తాలిబాన్లు 2021లో అధికారం చేజిక్కించుకున్నాక ఆఫ్ఘనిస్థాన్‌లో ఆదివారం వచ్చిన భూకంపం అతిపెద్ద మూడో విధ్వంసకర భూకంపం.

## రాష్ట్రంలో పలు జిల్లాల్లో నాలుగు రోజుల పాటు వర్షాలు

%వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఒడిశా తీరం దాటి అక్కడే స్థిరంగా ఉందని దీంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో నాలుగు రోజుల పాటు తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. అల్పపీడనం కారణంగా గాలులు సదులు తిరుగుతూ రాష్ట్రంపై ప్రభావం చూపుతున్నాయని తెలిపింది. అల్పపీడనం సముద్ర మట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి, నైరుతి దిశగా వంగి ఉందని అధికారులు తెలిపారు. రాబోయే 24 గంటల్లో ఉత్తర ఒడిశాను ఆనుకుని ఉత్తర ఛత్తీస్‌గఢ్ వైపు పయనించే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అంచనా వేసింది.అయితే అల్పపీడనం బలహీన పడుతుందా, తిరిగి సముద్రంలోకి వస్తుందా అనే విషయంపై స్పష్టత లేదని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ క్రమంలో శుక్రవారం రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. బలమైన ఉపరితల గాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లో అడక్కడక్క వీచే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. దీంతో పాటు మరో మూడు రోజులు పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలతో పాటు బలమైన ఉపరితల గాలులు వీస్తాయని వాతావరణ కేంద్రం ఆకుపచ్చ రంగు హెచ్చరికలు జారీ చేసింది.

## మా బంధం దౌత్యానికి మించినది: సింగపూర్‌పై మోదీ కీలక వ్యాఖ్యలు

స్థిరత్వం కోసం ఆసియాన్‌తో కలిసి పనిచేయడం కొనసాగిస్తాం" అని పేర్కొన్నారు.భవిష్యత్ భాగస్వామ్యం కోసం ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసినట్లు ప్రధాని వెల్లడించారు. ఇకపై సహకారం అధునాతన తయారీ, గ్రీన్ షిప్పింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటం టెక్నాలజీ, పట్టణ నీటి నిర్వహణ వంటి నూతన రంగాలకు విస్తరిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా సింగపూర్ సహకారంతో చెన్నైలో 'నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ స్కిల్లింగ్' ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కేంద్రం ద్వారా అధునాతన తయారీ రంగంలో అవసరమైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను తీర్చిదిద్దుతామని వివరించారు.డిజిటల్ కనెక్టివిటీలో భాగంగా ఇప్పటికే విజయవంతమైన యూపీఐ-పేనౌ అనుసంధానంలో కొత్తగా మరో 13 భారతీయ బ్యాంకులు చేరినట్లు మోదీ తెలిపారు. ద్వైపాక్షిక సమగ్ర ఆర్థిక సహకార ఒప్పందంతో (%జజుజూ%) పాటు, ఆసియాన్‌తో ఉన్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కూడా నిర్ణీత సమయంలో సమీక్షించాలని ఇరు దేశాలు నిర్ణయించాయని ఆయన పేర్కొన్నారు. గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీ ఇరు దేశాల స్టాక్ మార్కెట్లను కలుపుతూ ఒక వారధిగా నిలుస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ఆగ్నేయాసియాలో సింగపూర్ భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామి అని, రక్షణ సంబంధాలు కూడా రోజురోజుకు బలపడుతున్నాయని ఆయన గుర్తు చేశారు.

## గణేశ్ మహా నిమజ్జనం: హైదరాబాద్‌లో భారీగా ట్రాఫిక్ ఆంక్షలు

### సెప్టెంబరు 6,7 తేదీల్లో నిమజ్జనాలు

### ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్ వైపు వెళ్లే ప్రధాన మార్గాలు మూసివేత

### ప్రత్యామ్నాయ మార్గాల్లో వాహనాల రాకపోకలకు పోలీసుల ఏర్పాట్లు

నవరాత్రుల పాటు అంగరంగ వైభవంగా పూజలందుకున్న గణనాథులు గంగమ్మ ఒడికి చేరే సమయం ఆసన్నమైంది. వినాయక చవితి ఉత్సవాల ముగింపు ఘట్టమైన గణేశ్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా హైదరాబాద్ మహానగరంలో పోలీసులు సెప్టెంబరు 6, 7 తేదీల్లో భారీ ట్రాఫిక్ ఆంక్షలను ప్రకటించారు. దాదాపు 28 గంటల పాటు నగరంలోని కీలక మార్గాలలో వాహనాల రాకపోకలను నియంత్రించనున్నారు. శోభాయాత్ర ప్రశాంతంగా, సాఫీగా సాగేందుకు, అదే సమయంలో సాధారణ ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు నగర పోలీస్ యంత్రాంగం వెల్లడించింది. ఈ సమయంలో నగరవాసులు పోలీసులకు సహకరించి, ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా నగరం నలుమూలల నుంచి విగ్రహాలు హుస్సేన్ సాగర్, ఎన్టీఆర్ మార్గ్ వైపు తరలిరానున్నాయి. ఇందులో అత్యంత ప్రధానమైన బాలాపూర్ గణేశుడి శోభాయాత్ర బాలాపూర్ నుంచి ప్రారంభమై చాంద్రాయణగుట్ట, చార్మినార్, అబిడ్స్, లిబర్టీ మీదుగా ట్యాంక్‌బండ్ వైపు సాగుతుంది. అదేవిధంగా, సికింద్రాబాద్ ప్రాంతం నుంచి వచ్చే విగ్రహాలు ప్యాట్నీ, పారడైజ్, రాణిగంజ్, కర్బలామైదాన్ మీదుగా ట్యాంక్‌బండ్‌కు చేరుకుంటాయి. టోలిచౌకీ, మెహిదీపట్నం, లక్డీకాపూల్ ప్రాంతాల నుంచి వచ్చే విగ్రహాలు ఖైరతాబాద్ మీదుగా నెక్లెస్ రోడ్ వైపు వెళ్తాయి. టప్పాచబుత్ర, ఆసిఫ్‌నగర్ నుంచి వచ్చే విగ్రహాలను ఎంజే మార్కెట్ వరకు మాత్రమే అనుమతిస్తారు. ఈ ప్రధాన మార్గాలన్నింటిలో సాధారణ వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేయనున్నారు.

నగరంలోని వివిధ జోన్లలో ట్రాఫిక్‌ను భారీగా మళ్లించనున్నారు. ముఖ్యంగా సౌత్ ఈస్ట్ జోన్‌లో కేశవగిరి, చాంద్రాయణగుట్ట, మూసారాంబాగ్, చంచల్‌గూడ ప్రాంతాల నుంచి వచ్చే ట్రాఫిక్‌ను ఇతర మార్గాల వైపు పంపిస్తారు. అలియాబాద్, మదీనా, నయాపూల్, ఎంజే మార్కెట్, శివాజీ బ్రిడ్జ్, పుత్లిబౌలి, హిమాయత్‌నగర్, వైఎంసిఏ వంటి రద్దీ ప్రాంతాలలో కఠినమైన ఆంక్షలు ఉంటాయి. అదేవిధంగా, లిబర్టీ, అబిడ్స్, ఖైరతాబాద్, ట్యాంక్‌బండ్, బుద్ధభవన్ జంక్షన్లను పూర్తిగా మూసివేస్తారు. నార్త్ జోన్‌లో పాట్నీ, పారడైజ్, రాణిగంజ్ చౌరస్తాలలో ట్రాఫిక్‌ను దారి మళ్లిస్తారు. విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే లేదా ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) మార్గాన్ని మాత్రమే ఉపయోగించాలని పోలీసులు సూచించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వెళ్లాలనుకునే వారు బేగంపేట, పారడైజ్ మార్గాన్ని ఎంచుకోవడం సురక్షితం. అంతర్ రాష్ట్ర, జిల్లా బస్సులను చాదర్‌ఘాట్ వైపు మళ్లిస్తారు. ఆర్టీసీ బస్సులు సైతం రద్దీ సమయాల్లో మెహిదీపట్నం, కూకట్‌పల్లి, సికింద్రాబాద్, ఉప్పల్, దిల్‌సుఖ్‌నగర్, నారాయణగూడ వరకు మాత్రమే వచ్చి వెళ్లనున్నాయి.

## చెత్త కుప్పగా మారిన గ్రంథాలయం గ్రంథాలయం ముందు శుభ్రత పాటించని అధికారులు



తొలి సమయం తొర్రూరు సెప్టెంబర్ 4తొర్రూరు మున్సిపాలిటీలో కంటాయా పాలెం దగ్గర గల గత కొన్ని రోజులుగా గ్రంథాలయం ముందు చెత్త పేరుకుపోయినది అధికారులు మునిసిపాలిటీ సిబ్బంది చూసి చూడనట్టు వదిలివేసిన వైనం సాయంకాలం కాగానే చెత్తకుప్పలాగా కవర్లలో చెత్త కుప్పలుగా పడుతున్నది . ఎంతోమంది ఉదయం లేవగానే గ్రంథాలయం వచ్చి వెళ్తున్న ప్రజలు విద్యార్థులు గ్రంథాలయాలకు నిలయమైనది కాబట్టి గ్రంథాలయం దీనిని సరస్వతి నిలయం అని వాగ్రాతంలో ప్రచారంలో ఉండేవి క్రమంగా వేదాలు ఉపనిషత్తులు శాస్త్రాలు పురాణాలు ఇతిహాసాలు కావ్యాలు నాటకాలు మొదలైనవి తాళపత్రాలపై లభింపబడి ఉండేది ఇలాంటి గ్రంథాలయం ఇలాంటి గ్రంథాలయాల ముందు శుభ్రత పాటించకుండా ఉండడం బాధాకరమైన విషయం

## పెబ్బేరు పట్టణ మున్సిపల్ కార్మికులకు చీరల పంపిణీ





తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 4 పి హెచ్ సి పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనీ ఆరోగ్య ఉపకేంద్రము ఆరోగ్య కార్యకర్త గత ఏడు సంవత్సరం నుండి సంగమాల వెంకటమ్మ గారు ఆరోగ్య కార్యకర్త ఉండి, ఈ నెలలో హెల్త్ సూపర్వైజర్ గా ప్రమోషన్ పొందిన సందర్భంగా పట్టణ మున్సిపల్ కార్మికులకు చీరలు పంపిణీ చేయడం జరిగింది

అలాగే శ్రీ.గౌ.మునిసిపల్ కమిషనర్ ఖాజా అరీఫుద్దీన్ సార్ గారు మరియు మున్సిపల్ సిబ్బంది శ్రీమతి వెంకటమ్మ గారికి సన్మానం చేయడం జరిగింది.

ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ గణేష్ బాబు సార్ గారు, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, మహిళా ఆరోగ్య కార్యకర్త శారదా, డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్, జవాన్ రాజు, వార్డు ఆఫీసర్లు, ఆశ కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు

## బయ్యారం, మహబూబాద్ కురవి గార్ల బయ్యారం కేసముద్రం గూడూర్ మండలాల్లో ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు..



తొలి సమయం, మహబూబాబాద్ సెప్టెంబర్ 4:
జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు జిల్లా జిల్లావ్యాప్తంగా ఎంపిక చేసిన పట్టణాలు గ్రామాలలో ఫుడ్ ఫుడ్ సేఫ్టీ, క్వాలిటీ ఫుడ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు
ప్ గణేష్ నవరాత్రి ఉత్సవాలు నడుస్తున్న నేపథ్యంలో లడ్డూలు, పులిహోర ప్రసాదాలు, నాణ్యతను పరిశీలించారు,
గణేష్ ఉత్సవ కమిటీలు ప్రసాదాలు పులిహోరాలు తయారు చేయు సందర్భంలో తీసుకోవలసిన జాగ్రత్తలు సంబంధిత నిర్వాహకులకు తెలియజేశారు
భక్తులు ప్రజలు ఎలాంటి అనారోగ్య సమస్యలకు గురికాకుండా ఉండాలని జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ వి.ధర్మేందర్ సూచించారు,
డోర్నకల్, కురవి, గార్ల, బయ్యారం, కేసముద్రం, గూడూరు మహబూబాబాద్ మండలాలలో పర్యటించి సూచించడం జరిగిందని అన్నారు,
జిల్లాలో ఏదైనా హోటల్స్, బేకరీస్, స్వీట్ షాప్స్, రెస్టారెంట్స్, కిరాణా షాప్, తదితర షాపులలో ఏదైనా కల్తీ జరిగినట్లయితే తమ దృష్టికి తేవాల్సిందిగా ఫుడ్ ఇన్స్పెక్టర్, వి.ధర్మేందర్, 9000284353 ఫోన్ నెంబర్ కు తెలియజేయగలరని కోరారు.

# మహా అన్నదానంలో పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి



తొలి సమయం తొర్రూరు సెప్టెంబర్ 4తొర్రూరు మండలం వెలికట్టే గ్రామంలో గ్రామస్థుల ఆహ్వానం మేరకు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి గణనాదుడిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామస్థులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు..తరువాత భోజ్య తండా గ్రామానికి వెళ్లిన ఆమె, అక్కడి గ్రామస్థుల ఆహ్వానం మేరకు వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొని స్వయంగా ప్రారంభించారు. భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు..ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..వినాయక చవితి పండుగ ప్రజల ఏకతా, సౌభ్రాత్రుత్వానికి ప్రతీక. ఇలాంటి పండుగలు సామాజిక సేవకు వేదిక అవుతాయి. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజలతో పాటు, వారి అండగా నిలుస్తుంది అని పేర్కొన్నారు..గ్రామస్థులు ఆమె సేవా కార్యక్రమాలను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు..

## మానుకోట సమీపంలో లోకమాన్య బాలగంగాధర్ తిలక్ యువ కిశోర యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు

తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్ 4:మానుకోట సమీపంలోని హనుమంతుని గడ్డ ఏరియాలో లోకమాన్య బాలగంగాధర్ తిలక్ యువ కిశోర యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమంతో పాటు మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ అన్వేష్ ధర్మపురి హాజరై ఉత్సవాలను అభినందించారు.
అదే విధంగా నేతాజీ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ
“లోకమాన్య బాలగంగాధర్ తిలక్ ఆదర్శవంతమైన వ్యక్తి. భారతదేశం బ్రిటిష్ పరిపాలన కింద నలుగుతున్న సమయంలో ఆయన ‘స్వాతంత్ర్యం నా జన్మహక్కు’ అనే నినాదంతో ప్రజల్లో చైతన్యం నింపారు. గణేష్ ఉత్సవాలను బహిరంగ ప్రదేశాల్లో వాడవాడలా నిర్వహించే సంప్రదాయాన్ని ఆరంభించి హిందువుల ఐక్యతను బలపరిచారు. ఆ ఉత్సవాల వల్ల యువత స్వాతంత్ర్యోద్యమంలో ఉత్సాహంగా పాల్గొనే పరిస్థితి ఏర్పడింది. ఆ కాలంలో ప్రారంభమైన గణేష్ నవరాత్రి ఉత్సవాలు నేడు దేశవ్యాప్తంగా విలసిల్లుతూ, యువతలో భక్తి భావనతో పాటు జాతీయ చైతన్యాన్ని పెంచుతున్నాయి. ఇవి నవశకానికి నాంది అన్నట్టుగా ఉన్నాయి. యువకిశోర యూత్ వంటి సంఘాలు జాతీయ భావనతో ఈ ఉత్సవాలను కొనసాగించడం నిజంగా విశేషం. ఈ సంవత్సరం గణేష్ రూపాలతో పాటు దేశభక్తులైన శివాజీ మహారాజ్, రాణా ప్రతాప్, బాలగంగాధర్ తిలక్ చిత్రాలను ప్రతిష్టించడం ద్వారా



నేటితరం యువత భక్తితో పాటు జాతీయ భావనతో ముందుకు వస్తోంది. యువత ఉత్సాహం చూస్తుంటే భారతదేశం విశ్వగురు స్థానంలో నిలుస్తుందనే నమ్మకం కలుగుతోంది” అని పేర్కొన్నారు.
తదుపరి నేతాజీ సేవాసమితి ప్రధాన కార్యదర్శి కుదురుపాక వివేక్ మాట్లాడుతూ“పారిశుద్ధ్య కార్మికుల సేవ అమోఘం. వారిని సత్కరించుకోవడం అనేది నిజానికి భగవంతుని స్వరూపులైన నారాయణుడిని సేవించుకున్నట్లే” అని అభిప్రాయపడ్డారు.
ఈ కార్యక్రమంలో లోకమాన్య బాలగంగాధర్ తిలక్ యువ కిశోర యూత్ అధ్యక్షుడు కుదురుపాక శివప్రజ్వల్, సభ్యులు నవీన్ నాయుడు, వెలుగు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పలు వినాయక మండపాలను సందర్శించిన మల్లి బాబు యాదవ్.





తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 04. కామేపల్లి మండలంలో పలు వినాయక మండపాలను గురువారం నాడు డిసిసిబి డైరెక్టర్ మాజీ జడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ సందర్శించి ముదిరాజ్ బజార్ సెంటర్, డిబి సెంటర్ కుమ్మరి బజార్ సెంటర్, బస్టాండ్ సెంటర్ మరియు కొమ్మినేపల్లి కొత్త కాలనీ సెంటర్లో దాదాపు వెయ్యి మందికి పైగా పాల్గొన్న మహా అన్నదానం కార్యక్రమ%శీ% ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ రాజకీయాలతీతంగా వర్గాలకతీతంగా పిల్లలు పెద్దలు యువకులు వినాయక నవరాత్రులను ఉత్సాహంగా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, ఇదేవిధంగా ఆరో తారీకు శనివారం నాడు జరిగే నిమజ్జనా కార్యక్రమంలో ఎలాంటి తప్పిదాలు ప్రమాదాలు లేకుండా జరుపుకున్నప్పుడే ఆ వినాయకుడిని భక్తితో కొలిచినట్లు లెక్క అని తెలిపారు. గత రెండు నెలల నుండి వర్షాలు లేక రైతులు ఇబ్బంది పడుతున్న తరుణంలో విఘ్నాలకు ఆధిపత్యం వహిస్తున్న ఆ గణనాధుని కొలిచిన రోజు నుండి ఈనాటి వరకు కురిసిన వర్షాల వల్ల చెరువులు కుంటలు నిండి రైతుల కళ్ళల్లో ఆనందాలు, వచ్చాయని, సంతోషంగా ఉన్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, షేక్ రబ్బానీ పాషా, షేక్ నాగుల్ మీరా భూక్య నాగేంద్రబాబు, బాదావత్ నాగరాజు బోడ గణేష్ బోడ రాజు,శీలం పుల్లయ్య, బానోతు లక్ష్మ, మేకల మల్లికార్జునరావు, దేరంగుల తిరపయ్య, షేక్ సొందు, రాయల నాగ శంకర్, తురక బిక్షం, రాయల వెంకన్న, యంద్ర సత్యం, రాయల ఉపేందర్, మనో రవి త్వరగా హరి జక్కంపూడి వెంకటేశ్వర్లు, చల్ల మల్లయ్య బద్దల సంగయ్య గూడూరు నాగరాజు, పల్లె సంగయ్య, పల్లె వెంకటనారాయణ, చింతల వెంకటేశ్వర్లు అంబడిపూడి వెంకటయ్య, పోతనబోయిన వెంకన్న, ఐతన బోయిన వీరభద్రం గూడూరు ముత్తిలింగం షేక్ మీరంజాని దూగుంట్ల వెంకన్న, కానుగల కృష్ణ మరియు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్..





తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్ 4 2025: వినాయక చవితి పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని నిజం చెరువులో,చేపడుతున్న నిమజ్జన ఏర్పాట్లను మహబూబాబాద్ శాసనసభ్యులు డా, భూక్యా మురళీ నాయక్ పరిశీలించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్తు, గజ ఈతగాళ్లు, క్రేన్లు ఏర్పాటు చేయడంతో పాటు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత కొన్ని సంవత్సరాలుగా వినాయక మండపాలు ఏర్పాటు చేసి భక్తులు ఇందుకు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రైతులకు యూరియా సరఫరా చేయాలి పిఎసిఎస్ చైర్మన్



తొలి సమయం శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 4 శ్రీరంగాపూర్ మండల రైతులు యూరియా లేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే వారికి సరిపడా యూరియా సరఫరా చేయాలని పిఏసిఎస్ చైర్మన్ జగన్నాథం నాయుడు ప్రభుత్వాన్ని కోరారు మండలంలోని రైతులు ఒక్క దాప కూడా సరిగ్గా యూరియా వెయ్యలేదని దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండు చేశారు ఈ సందర్భంగా వెంకటాపూర్ లోని గోదాంలో యూరియా అమ్మకాలను ఆయన పర్యవేక్షించారు

## ఏజెన్సీ ఏరియాలో పత్తి పంటను పీకేస్తున్న ఫారెస్ట్ అధికారులు



తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 04.ఇల్లందు నియోజకవర్గ పరిధిలో బంగారు చిలక. కోరం శిరోమణి పగడాయి గూడెం ,రెండు ఎకరాల పత్తి పంటను ఫారెస్ట్ అధికారులు దగ్గర ఉండి పత్తి పంటను పీకుతున్న దృశ్యాలు ,నోరుమెదపని ప్రభుత్వ యంత్రాంగం .వేడుక చూస్తున్న ఉన్నత అధికారులు .పంట నష్టపోయి లబోదిబోమంటున్న పేద రైతులు. నోటి కాడికి వచ్చిన పంటను పీకి వేయడం వలన భయాందోళనకు గురవుతున్న ఏజెన్సీ గ్రామ ప్రాంత ప్రజలు.

## సీఎం.ఆర్.ఎఫ్. పేదలకు వరం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు - ఇసంపెల్లి వెంకటేష్.



తొలిసమయం, నెల్లికుదురు, సెప్టెంబర్ 04.మహబూబాబాద్ జిల్లాల్లికుదురు మండలం మునిగలవీడు గ్రామ వాసి గద్దల ఎల్లయ్య తండ్రి లాలయ్య ఇటీవల వెన్నుపూస సర్జరీ చేపించుకొని సీఎం సహాయనిదికి దరఖాస్తు చేసుకున్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ మెంబర్ ఎంపీ. పోరిక బలరాం నాయక్ గారి చోరువతో మునిగలవీడు గ్రామానికి చెందిన గద్దల ఎల్లయ్య గారికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి గారి ఆశీషులతో సీఎం. సహాయ నిది ద్వారా గద్దల ఎల్లయ్య గారి భార్య గద్దల నిలమ్మ గారికి 52 వేల రూపాయలు చెక్కును గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇసంపల్లి వెంకటేష్ అందించారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇసంపెల్లి మల్లయ్య, ధర్మారపు శ్రీకాంత్, %వాన్%. సమాజ్ పాషా, గద్దల ఐలయ్య, పారిపెల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దంతాలపల్లి మండలములో సీసీ రోడ్ల ప్రారంభం



తొలి సమయం దంతాలపల్లి సెప్టెంబర్ 4 2025ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రునాయక్ సహకారంతో, దంతాలపల్లి మండలానికి 90 లక్షలు విలువ గల సి ఆర్ ఆర్ సప్లాన్ సిసి రోడ్లను కేటాయించడం జరిగింది. ఈరోజు దంతాలపల్లి మండలంలోని పెద్దముప్పార%శీ% గ్రామంలో 10 లక్షల విలువ గల ఎస్సీ. సి ఆర్ ఆర్ సప్లాన్ సిసి రోడ్లను కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన ఏ ఎం సి వైస్ చైర్మన్ తొర్రూరు %డ%దంతాలపల్లి మండల అధ్యక్షులు గుగులోతు భట్టు నాయక్ . జిల్లా నాయకులు. గురుపాల్ రెడ్డి. రాంరెడ్డి. నియోజకవర్గ యువజన కాంగ్రెస్ యూత్ ఉపాధ్యక్షులు హరికృష్ణ.మండల నాయకులు. పొన్నోటి బాలాజీ.తండ రాములు. నవీన్ రెడ్డి. గ్రామపార్టీ అద్యక్షులు అంజి. గణేష్.మరియు తదితరులు పాల్గొన్నారు

## లోయలో పడిన బస్సు: 15 మంది మృతి

కొలంబో: శ్రీలంకలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎల్లా-వెల్లవాయ ప్రధాన రహదారిపై మినీ బస్సు అదుపుతప్పి లోయలో పడిపోవడంతో 15 మంది మృతి చెందగా 18 మందికి తీవ్రంగా గాయపడ్డారు. వాహనదారుల సమాచారం మేరకు పోలీసులు, అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వారిని బదుల్ల బోధనాస్పత్రికి ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రులలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. మృతులలో ఎనిమిది మంది మహిళలు ఉన్నారు. ఎల్లా-వెల్లవాయ ప్రధాన రహదారిపై 24వ కిలోమీటర్ మూల మలుపు వద్ద బస్సు అదుపుతప్పి 500 మీటర్ల లోతుగల లోయలో పడిపోయింది. మున్సిపల్ కౌన్సిల్‌కు చెందిన 30 మంది ఉద్యోగులు ఎల్లాలో విహారయాత్రకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది.

# గణేషుని శోభయాత్ర పై ఎమ్మెల్యే కోరం సమీక్షా సమావేశం.

### రూట్ మ్యాప్,శాంతి భద్రతలపై పోలిస్ అధికారులకు ఎమ్మెల్యే గారు పలు సూచనలు.







తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 04.ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో గల గణేష్ ని శోభాయాత్ర నిమజ్జన ఏర్పాట్లపై అధికారులు, పోలీస్,గణేష్ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేసి రూట్ మ్యాప్ శాంతి భద్రత ఏర్పాట్లపై పోలీస్ అధికారుల వద్ద నుండి వివరాలు అడిగి తెలుసుకుని సత్యనారాయణపురం లో గల చెరువుకుంటను అధికారులతో కలిసి పరిశీలించిన ఇల్లందు నియోజక వర్గం శాసనసభ్యులు కోరం కనకయ్య.వారి వెంట పాల్గొన్న ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు.
మున్సిపాలిటీ కమిషనర్ శ్రీకాంత్,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, సీఐ తాటిపాముల సురేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు టౌన్ అధ్యక్షులు దొడ్డా డానియల్,ప్రధాన కార్యదర్శి జాఫర్,నాయకులు మాడుగుల సాంబమూర్తి బోళ్ళ సూర్యం చిల్లా శ్రీను,గందె సదానందం,చెరుకుమల్ల శంకర్,గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు కొల్లి సంజీవరెడ్డి,%ణఖ% శ్రీను,అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఎంపీ సోయం బాబు రావు ఎమ్మెల్యే తెల్లం పై ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ అనుచిత వ్యాఖ్యల పై ప్రభత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి

### ఉద్యోగ సర్వీస్ రూల్స్ ప్రకారం ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ పై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి

### తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ సభ్యులు కోడెం వెంకటేశ్వర్లు

తొలిసమయం డెస్క్ హైదరాబాద్ సెప్టెంబర్ 4: ఆదిలాబాద్ జిల్లా మాజీ ఎంపీ సోయం బాబురావు,భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్ రావు ల పై ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ ఒక ప్రభుత్వ ఉ ద్యోగిగా మాట్లాడిన అనుచిత వ్యాఖ్యల పై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ కార్యదర్శి కోడెం వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని ఓ ప్రెస్ నోట్ ద్వారా డిమాండ్ చేసారు.




ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణా సంస్కృతి సంప్రదాయాలతో సంబంధంలేని, ఉత్తరభారత దేశాల నుండి వలస వచ్చిన వ్యాపార, వాణిజ్య రంగాలకు చెందిన వారికి, స్థానిక గిరిజనులతో సమాన హోదాను కలిపించడాన్ని, మరియు 1976 ఎమర్జెన్సీ కాలంలో లంబాడీలను గిరిజన జాబితాలో చేర్చిన పద్దతి రాజ్యాంగ అధికరణ 342 ప్రకారం జరుగలేదని మాజీ ఎంపీ సోయం బాబురావు మరియు ప్రస్తుత భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావులు సుప్రీం కోర్టుకు అశ్రయించారు అన్నారు. ఆదివాసీల మనుగడ కోసం, రాజ్యాంగ అధికరణల వాస్తవాలపై న్యాయం కోసం, సుప్రీం కోర్టు కు వెళ్ళిన జాతి పెద్దలు సోయం బాబురావు మరియు తెల్లం వెంకట్రావులను ఉద్దేశిస్తూ సోయి లేని సోయం, తెలివి లేని తెల్లం అని ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడిన మాటలను యావత్ తెలంగాణా ఆదివాసీ సమాజం తో పాటు తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని, ప్రభుత్వ ఉ ద్యోగ సర్వీసు రూల్స్ ప్రకారం ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదివాసీ పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ కోరుతుందని కోడెం వెంకటేశ్వర్లు అన్నారు.

# మాదాపూర్ మై హూమ్ పూజలో రికార్డ్ స్థాయిలో లడ్డూ వేలం పాట



తొలి సమయం హైదరాబాద్ డెస్క్ సెప్టెంబర్ 4 2025: మాదాపూర్ మై హూమ్ భుజాలో లడ్డు వేలం పాట రికార్డు ధర పలికింది. చాలా సేపటి వరకు లడ్డూ వేలంపాట హూరా హూరీగా సాగింది. ఈ వేలం పాటలో రూ. 51,07,777లకు లడ్డూను గణేష్ రియల్ ఎస్టేట్ సంస్థ అధినేత ఇల్లందు గణేష్ సొంతం చేసుకున్నారు. గత సంవత్సరం ఇక్కడ లడ్డు వేలం పాట రూ. 29 లక్షలకు పాడారు. గతేడాది కూడా లడ్డూను గణేష్ నే దక్కించుకున్నారు. ఈ ఏడాది కూడా ఆయనే దక్కించుకోవడం విశేషం. గణేష్ రియల్ ఎస్టేట్ సంస్థ అధినేత, ఖమ్మం జిల్లా ఇల్లందు గ్రామ వాసి గణేష్, సరిత దంపతులు ఈ లడ్డూను దక్కించుకున్నారు. ఇదిలా ఉంటే గతేడాది బాలాపూర్ లడ్డూ ముప్పై లక్షల ఒక వెయ్యి రూపాయలకు వేలం పాడగా ఇప్పుడు మై హూమ్ భుజా లడ్డూ వేలంలో దానిని దాటేసింది.

# కార్పొరేషన్ అభివృద్ధి ధ్యేయంగా ఎమ్మెల్యే కూనంనేని కృషి



### అభివృద్ధి పనులకు ఎంపీ రామ సహాయం రఘు రామ రెడ్డితో పాటు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు శంకుస్థాపనలు విద్యానగర్లో మంచినీటి పైప్లైన్ ఎక్స్టెన్షన్ కోసం శంకుస్థాపన

తొలిసమయం కొత్తగూడెం, సెప్టెంబర్ 04: పారిశ్రామి కేంద్రాలుగా ఉన్న కొత్తగూడెం పాల్వంచ పట్టణాలు అభివృద్ధితోపాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కూనమినేని సాంబశివరావు ఎంతగానో కృషి చేస్తున్నారు. ఈ క్రమంలోనే గురువారం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ్ సహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే కూనమినేని సాంబశివరావు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు నిర్వహించారు. అయితే చుంచుపల్లి మండల పరిధిలోని విద్యానగర్ కాలనీలో విస్తరించి ఉన్న పలు ప్రాంతాల ప్రజలకు మంచినీటి సౌకర్యం అందించేందుకు మిషన్ భగీరథ పైప్ లైన్ విస్తరణకు ఎమ్మెల్యే కూనమితో పాటు ఎంపీ శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యానగర్ ప్రాంతంలో గల సారయ్య కాలనీలో మంచినీటి ట్యాంకును నిర్మించేందుకు, పైప్ లైన్ ఏర్పాటు చేసేందుకు శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టినట్లు కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని సిపిఐ 3టౌన్ ఏరియా కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, చుంచుపల్లి కార్యదర్శి వాసిరెడ్డి మురళి, కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, 1టౌన్ పట్టణ కార్యదర్శి వెంకటేశ్వర్రావు, సహాయ కార్యదర్శులు బోయిన విజయ్, సత్యనారాయణ చారీ, పట్టణ సహాయ కార్యదర్శి మాచర్ల శ్రీను ఇతరు నాయకులు పాల్గొన్నారు.

దిన పత్రిక తొలి సమయం

శుక్రవారం 05 సెప్టెంబర్ 2025

# తోటకూర.. అన్ని రుచుల కలిపిన ఆకు కూరని ఎలా సాగు చేయాలి?



మన రాష్ట్రంలో ఆకు కూరలన్నీ కలిపి ప్రస్తుతం సుమారుగా 16,740 ఎకరాలలో సాగుచేయబడి, 36,823 టన్నుల దిగుబడినిస్తున్నాయి. ఆకు కూరలు సమీకృత పోషకాహారంలో చాలా ముఖ్యమైన భాగం. ఇందులో ఎక్కువ లవణాలు, విటమిన్లు, ప్రోటీన్లు ఉన్నాయి.మనం పండించే ఆకుకూరల్లో తోటకూర ముఖ్యమైనది. ఎలాంటి పరిస్థితుల్లో పెంచటానికి అనువైనది. శీతాకాలంలో ఉష్ణోగ్రత 15 సెల్సియస్ కంటే తక్కువ ఉంటే పెరుగుదల సరిగా ఉండదు.ఇసుకతో కూడిన గరప నేలలు అనుకూలం. ఉదజని సూచి 6.0 – 7.0 ఉన్న నేలలు అనుకూలం.

నీరు నిలిచే బంకమట్టి నేలలు, ఇసుక నేలలు పనికిరావు. నేలను 4 – 5 సార్లు బాగా దుక్కిదున్నాలి. ఎకరాకు 10 టన్నుల పశువుల ఎరువును వేయాలి. మళ్ళను బాగా చదునుగా చేసుకోవాలి.తోటకూరని ఎక్కువగా వర్షాకాలం అయితే జూన్ నుండి అక్టోబరు నేలలో సాగు చేస్తారు. వేసవికాలంలో మే నేలలో సాగు చేస్తే మంచి దిగుబడి వస్తుంది. ఎకరాకు 800 గ్రాముల విత్తనం అవసరమవుతుంది. విత్తనం వేసేటప్పుడు 10 రెట్లు సన్నటి ఇసుకతో కలిపి వేయాలి. నారుమడిలో పోసుకొని కూడా 20 సెం.మీ. దూరంలో నాటుకోవచ్చు. ఈ విధంగా చేస్తే 1 కిలో విత్తనం సరిపోతుంది. విత్తనం వెదజల్లితే ఎకరాకు 2 కిలోల విత్తనం కావాలి.

**తోటకూర రకాలు:**

ఆర్.ఎన్.ఎ. 1: ఆకులు, కాండం లేత ఆకుపచ్చ రంగులో ఉంటాయి. ఈ రకంలో విటమిన్ 'ఎ','సి'లు అధికంగా ఉండటంతో పాటు కాండం కూడా పీచు లేకుండా చాలా మృదువుగా ఉండి, రుచికరంగా ఉంటుంది. నెలరోజుల్లో ఒక ఎకరాకు 6–7 టన్నుల వరకు దిగుబడినిస్తుంది. మొదటి కోత విత్తిన 15–20 రోజులకు వస్తుంది. కోత తరువాత బాగా శాఖలు విస్తరిస్తాయి. నీటి ఎద్దడి, తెల్ల ఆకుమచ్చ తెగులును తట్టుకొని అధిక దిగుబడి నిస్తుంది. ఆంధ్రప్రదేశ్ లోని అన్ని ప్రాంతాల్లో ఖరీఫ్, వేసవి కాలంలో పండించేందుకు అనువైనది.

ఆకులు,కాండం లావుగా ఉండి కండ కలిగి ఉంటాయి. ఒక ఎకరానికి 3–3.5 టన్నుల దిగుబడిని 25 రోజులలో ఇస్తుంది. ఆకులు వెడల్పుగా ముదురు ఆకుపచ్చ రంగుతో ఉంటాయి. విత్తనాలు చిన్నవిగా, నల్లగా ఉంటాయి.

ఆకులు కోలగ, ముదురు ఆకుపచ్చ రంగులో పొడవుగా ఉంటాయి. కాండం లేతగ, మృదువుగా ఉంటుంది. విత్తిన 30 రోజులకు కోతకు వస్తుంది. కాండం కూడ కూరగా పనికి వస్తుంది. ఎకరాకు 4–5 టన్నుల వరకు దిగుబడినిస్తుంది. విత్తనాలు పెద్దవిగా, నల్లగా ఉంటాయి.

మొక్కలు పొట్టిగా, ఆకులు చిన్నవిగా ఉంటాయి.

**సిరికూర :**

మొక్కలు పొట్టిగ, ఆకులు చిన్నవిగ ఉంటాయి. కాండం, వేరు కలిసే చోట గులాబిరంగులో ఉంటుంది. నాటిన 25 రోజులకు లేత మొక్కలను కాండంతో సహా కూరగా వాడుకొనవచ్చు. ఈ రకాలే కాకుండా పూసాకీర్తి, పూసాకిరణ్, పూసాలాల్ చౌలై, అక్క అర్క అరుణ రకాలను కూడా రైతులు సాగు చేస్తున్నారు. ఎకరాకు 20 కిలోల నత్రజని, 20 కిలోల భాస్వరం, 20 కిలోల పొటాష్ ల నిచ్చే ఎరువులను వేసి బాగా కలియదున్నాలి. కత్తిరింపులు తీసుకునే రకాలకు ఎకరాకు 30 కిలోల నత్రజనిని మూడు భాగాలుగా చేసి ప్రతి కత్తిరింపు తర్వాత నత్రజనిని వేసి నీరు పెట్టాలి.విత్తిన 15 %--% 20 రోజుల తర్వాత 20గ్రా యూరియా, ఒక లీటరు నీటికి, 20 పి.పి.యమ్ జిబ్బరెల్లిక్ ఆసిడ్ , ఒక లీటర్ నీటికి కలిపిన ద్రావణం పిచికారి చేస్తే అధిక లాభాలు వస్తాయి. అంతేకాక 25% నత్రజని ఆదా అవుతుంది. కలుపు నివారణకు ఎకరాకు డ్యుయల్ మందును తేలిక నేలలకు ఒక లీటరు లేదా బరువు నేలలకు 1.5 లీ. చొప్పున 200 లీటర్ల నీటిలో కలుపుకొని విత్తినలు నాటిన 24 – 48 గంటలలో భూమిపై పిచికారి చేయాలి. భూమిలో తేమను బట్టి 7 – 10 రోజుల వ్యవధితో నీరు కట్టాలి. వేసవిలో ప్రతి 5 – 6 రోజులకు ఒక తడిని ఇవ్వాలి.

ఆకుల అడుగు భాగాన తెల్లటి బుడిపెల వంటివి ఏర్పడతాయి. ఆకు పైభాగాన లేత పసుపు రంగు మచ్చలు ఏర్పడి, పండుబారి ఎండిపోతాయి. దీని నివారణకు లీటరు నీటికి 3గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా 2.5 గ్రా. మాంకోజెబ్ మందును కలిపి పిచికారి చేయాలి. ఆకుల అడుగు భాగం బాగా తడిచేలా చూడాలి.

చిన్న, పెద్ద పురుగులు ఆకులను కొరికి వేయడం వలన ఆకులు పనికి రాకుండా పోవడమేగాక, మార్కెట్ లో సరైన రేటురాదు. వీటి నివారణకు మలాథియాన్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పిచికారి చేసిన తర్వాత కనీసం 10 రోజుల వ్యవధి ఇచ్చి ఆకుకోయాలి.

కోత రకాలలో విత్తిన 25 రోజులకు మొదటి సారిగా తరువాత ప్రతి వారం నుండి 10 రోజులకు ఒక కోత చొప్పున 90 రోజులలో 4 %--% 5 టన్నుల వరకు దిగుబడి వస్తుంది. మొక్కను వేర్లతో సహా పీకి కట్టలు కట్టే రకాలలో 3 టన్నుల వరకు దిగుబడి వస్తుంది.

# ఈ కోడి మాంసం కిలో 1200 రూపాయలు.!






కరోనా తర్వాత అందరూ ఉద్యోగం కన్నా వ్యాపార చేసుకోవడమే మేలు అన్ని అనుకుంటున్నారు. సొంత గ్రామంలో ఉండి అక్కడే వ్యాపారం చేసుకోవడానికి అందరూ ఇష్ట పడుతున్నారు. గ్రామంలోనే ఉంటూ లక్షల్లో లాభాలిచ్చే బిజినెస్ ఐడియాలతో వ్యాపారం చేయాలి అనుకున్న వారికి కడక్‌నాథ్ కోళ్ల వ్యాపారం మార్కెట్లో ఈ మధ్య కాలంలో బాగా సందడి చేస్తుంది. కడక్‌నాథ్ కోళ్లు నలుపు రంగులో ఉండి, వాటి రక్త మాంసాలు కూడా నల్లగానే ఉంటాయి.కడక్‌నాథ్ కోళ్ళలో కొలెస్టరాల్ తక్కువగా ఉండటం వల్ల హార్ట్, షుగర్ పేషెంట్ల ఈ కోళ్లను తిన్నడం ఆరోగ్యానికి మంచిది. ఈ కడక్‌నాథ్ కోళ్ళలో ఐరన్, ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. కడక్‌నాథ్ కోళ్లను తిన్నడం వల్ల శరీరానికి చాలా పోషకాలు లభిస్తాయి. అందువల్ల మార్కెట్లో ఈ కోళ్ళకి మంచి డిమాండ్ ఉంది.మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కడక్‌నాథ్ కోళ్లను ఎక్కువగా పెంచుతున్నారు. ఈ ప్రాంతాల్లో కోడక్‌నాథ్ కోళ్లను కాలీమాసీ అని అంటారు. ఈ రాష్ట్రాల్లో కోడక్‌నాథ్ కోళ్ళకి మంచి డిమాండ్ ఉండటంతో కృషి విజ్ఞాన కేంద్రాలు కడక్‌నాథ్ కోడి పిల్లలను అందిస్తుంది. ఈ కడక్‌నాథ్ కోళ్లు మధ్యప్రదేశ్‌లోని ఝబువా జిల్లాలో పుట్టడం వల్ల ఆ కడక్‌నాథ్ కోళ్లుకు జిఐ ట్యాగ్ కూడా ఇచ్చారు.

ఈ కడక్‌నాథ్ కోళ్ల వ్యాపారాన్ని మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాలు సబ్సిడీలు, పథకాలు ఇస్తున్నారు. ఛత్తీస్‌గఢ్‌లో కడక్‌నాథ్ కోళ్ల వ్యాపారానికి 53,000 పెట్టుబడి అవుతుంది. ఈ 53,000 పెట్టుబడిని ప్రభుత్వ అకౌంట్లో డిపాజిట్ చేస్తే, ప్రభుత్వమే 1000 కోడిపిల్లలు, 30 కోళ్ల జాలీ, 6 నెలల పాటు ఉచిత దాణాను ఇచ్చి టీకా, ఆరోగ్య సంరక్షణ బాధ్యతను కూడా ప్రభుత్వమే తీసుకుంటుంది. ఈ కోళ్ల మార్కెటింగ్ కూడా ప్రభుత్వం సహాయం చేస్తుంది.

ఒక్క కడక్‌నాథ్ కోడిపిల్ల 70–100 రూపాయలు ఉంటుంది. ఈ కడక్‌నాథ్ కోడి గుడ్డు 20–30 అమ్ముతున్నారు.ఇతర రాష్ట్రలో 1000 కడక్‌నాథ్ కోడిపిల్లలతో వ్యాపారికి షెడ్ నిర్మించడానికి, కేజ్‌లల్లో పెంచడానికి, దాణా, ఇతర ఖర్చులు 4 లక్షలు వరకి పెట్టుబడి అవుతుంది. ఈ కడక్‌నాథ్ కోడిపిల్లలలు మూడు నాలుగు నెలల్లో అమ్ముకోవచ్చు.ఒక్క కడక్‌నాథ్ కోడి రెండు కిలోల వరకి పెరుగుతుంది. ఒక కిలో కడక్‌నాథ్ కోడి 1000–1200 వరకు మార్కెట్లో అమ్ముతున్నారు. ఈ కోళ్ల వ్యాపారం ఆన్లైన్ ద్వారా కూడా చేస్తున్నారు. ఆన్లైన్లో ఒక కోడి 800 వరకి అమ్ముతున్నారు. 1000 కోడి పిల్లలతో వ్యాపారం చేస్తే 9 లక్షల వరకి లాభాలు వస్తాయి.

# బీర సాగులో అద్భుతాలు.. లక్షల ఆదాయం.!



కూరగాయల సాగు, ఉత్పత్తిలో ప్రపంచంలోనే భారత్ నెంబర్ వన్. మన రైతులు ఎప్పటికప్పుడు అధునాతన పద్దతులు, సంకరజాతి విత్తనాలు ఉపయోగిస్తూ కూరగాయల సాగులో అధిక దిగుబడులు సాధిస్తున్నారు. పూర్వ బీర సాగు చేసిన రైతులు నేలపై పాటించేవారు. ఆ విధానంలో పెద్దగా దిగుబడులు వచ్చేవి కావు. నేడు కొందరు రైతులు అడ్డ పందిరి విధానంలో బీర సాగు చేస్తూ లక్షల్లో సంపాదిస్తున్నారు. శ్రీకాకుళం జిల్లా సోంపేట సమీపంలో మండపిల్లి గ్రామ రైతు పార్వతీశం బీర సాగులో అపార అనుభవం గడించారు. ఏటా మూడు పంటల బీర సాగు చేస్తూ ఆదర్శ రైతుగా నిలిచారు.

అడ్డు పందిరి విధానంలో అధిక దిగుబడులు

నెల రోజులు పాకిన మొక్కలను అడ్డు పందికి పాకిస్తారు. ముందుగా అవు కర్రలు వాటిని అల్లుతూ లంగరు వైరు చుట్టి వాటికి బీర మొక్కలను పాకిస్తున్నారు. తీవ్రమైన గాలులు వచ్చినా అడ్డు పందిరి పడిపోకుండా కట్ట కర్రలు ఉపయోగిస్తున్నారు. లంగరు తీగ కేజీ రూ.300 ఉంటుంది. 25 సెంట్ల భూమికి 5 కేజీలు అవసరం అవుతుంది. అంటే 25 సెంట్లకు రూ. 1500 ఖర్చవుతోంది. లావు తాడు మరో 5 కేజీలు అవసరం ఉంటుంది. నెల రోజులు నేలపైన పాకిన మొక్కలను లంగరు వైరుకు పాకిస్తున్నారు. దీని వల్ల దిగుబడులు బాగా పెరుగుతున్నాయి. కాయ కోయడం కూడా చాలా తేలిక. 75 రోజులకే బీర లో మంచి దిగుబడులు తీయవచ్చని పార్వతీశం తెలిపారు. పంట వేసిన రెండున్నర నెలల నుంచి ఆ తరవాత మూడు నెలల వరకు దిగుబడి వస్తుంది. ఇలా 105 రోజుల పాటు రోజు విడిచి రోజు బీర కాయల దిగుబడులు వస్తున్నట్టు రైతు పార్వతీసం వారి అనుభవాలను పంచుకున్నారు.

ఈస్ట్ కోస్ట్ కంపెనీకి చెందిన రామా అనే వెరైటీ బీరను సాగు చేసి ఎకరాకు రూ.2 లక్షల ఆదాయం తీస్తున్నారు. 25 సెంట్లలో రోజు మార్చి రోజు వంద కేజీల దిగుబడి వచ్చిందని రైతు తెలిపారు. కిలో రూ.40కి విక్రయించారు. 25 సెంట్లలో 30 క్వింటాళ్ల దిగుబడి సాధిస్తున్నారు. ఇలా సగటున కిలో రూ.30 ధర అనుకున్నా 25 సెంట్లలో రూ.90 వేల ఆదాయం సంపాదిస్తున్నారు.

సొరసాగులో రైతు దిట్ట

సొర, బెండ సాగుతో ఏటా రూ.2 లక్షలు సంపాదిస్తున్నారు.కేవలం 90 సెంట్ల భూమిలో మూడు రకాల కూరగాయలు సాగు చేస్తూ సంవత్సరం పొడవునా దిగుబడులు సాధిస్తున్నారు. ఏటా మూడు పంటలు, మూడు రకాల కూరగాయల సాగుతో ప్రతి రోజూ ఆదాయం వస్తోందని రైతు పార్వతీశం చెబుతున్నారు. పొలం వద్దకే వచ్చి వ్యాపారులు కొనుగోలు చేసి తీసుకెళుతున్నారని ఆయన చెప్పారు.

# సేంద్రియ వ్యవసాయంలో చెరుకు సాగు చేయడం ఎలా ?



నీటి సదుపాయం ఉన్న మెరక భూములు లేదా తోట భూములు అనువైనవి. తేమను పోషకాలను ఎక్కువగా నిలుపుకోలేని తెలికనేలలను సేంద్రియ పదార్థాలువేసి అభివృధి పరచి చెఱకు నాటు కోవాలి . సారహీనమైన, లోతు తక్కువ కలిగి నేల పైపోరా గట్టి పడే భూము లను లోతైన దుక్కిచేసి ఎకరాకు 1 టన్ను పొడిగా చేసిన వేరుసెనగ తొక్కలను లేక వారి ఊక వేసి అభివృద్ధి పరచుకోవాలి . పాల చౌడభూముల్లో చెఱకు నాటేటపుడు, ముందుగా లవణాలను మురుగు నీటి కలవ ద్వారా తిసివేయాలి. లవణ పరిమితి నేలలో సెంటి మీటరుకు 2 మీలీ మోస్ లకన్నా ఎక్కువ ఉండకూడదు. క్షారభుములకు జిప్సం వేసి అభివృధి పరచి నాటుకోవాలి రేగుర్ నేలలో నిజామాబాదు, చల్క భూముల్లో 45 సెం.మీ. వరకు లోతు దుక్కి చేస్తే వేళ్ళ వ్యాప్తి బాగా ఉంటుంది.

పూత పూయని చెరుక చిగురు భాగంగాని, 7–8 నెలల వయస్సు గల లేవడి తోటల చెరుకును గాని మూడు కళ్ళ ముచ్చెలుగా కొట్టి విత్తనంగా వాడాలి . లేవడి తోటలను పెంచేందుకు ముదురు తోగుల నుంచి సేకరించిన గడలను మొదలు, చివర 1/3 భాగాలకు తీసివేసి మూడు కళ్ళ ముచ్చెలుగా చేసి, వేడి నీటిలో 52 సెల్సియస్ వద్ద 30 నిముషాలు లేదా తేమతో మిళితమైన వేడి గాలి 54 సెల్సియస్ వద్ద 4 గంటలు విత్తన శుద్ధి చేయాలి . వేడి నీటి విత్తన శుద్ధి ద్వారా కాటుక, గడ్డిదుబ్బ, ఆకుమాడు తేగుళ్ళను అరికట్టవచ్చు.

%కోస్తా ఆంధ్రాలో జనవరి %--% మార్చి మాసాల్లో, తెలంగాణాలోని ఎక్సాలి పంటను డిసంబర్ జనవరిలో ఆడాల్సి ఆగష్టు, సెప్టెంబర్లోను, రాయలసీమ ప్రాంతంలో జనవరి, ఫెబ్రవరిలోను నాటుకోవచ్చు. ముందుగా ఆడుటకు నవంబరు, జనవరి , మధ్యకాలంలో ఆడుటకు ఫెబ్రవరి %--% మార్చి, ఆలస్యంగా ఆడుటకు మార్చి లో అనువైన రకా నేలను 25–30 సెం .మీ లోతు వరకు ఇనుప నాగలితో దున్ని మెత్తటి దుక్కి చేయాలి 4–6 వారాలకు ముందు ఎకరాకు 10 టన్నుల పశువుల ఎరువు లేదా 5 టన్నుల బాగా ఆరిన పొడి ఫిల్టర్ మడ్డి వేసి కలియ దున్నాలి. చదును చేసిన తరవాత కాలువలను, బోదెలను రిడ్జర్ లేదా రెక్కల నాగలితో వేసుకోవాలి. కాలువ వెడల్పు 30 సెం .మీ లోతు 20 సెం మీ వుండాలి . చాళ్ళ మధ్య స్వల్పకాలిక 80 సెం .మీ మద్యకాలిక రకాలకు 90 సెం .మీ ఆలస్యంగా వర్షాధారంగా నాటే చెఱకు కు 60 సెం.మీ ఎడం ఉండాలి.

పచ్చిరొట్ట ఎరువులు:

పొలంలో పైరు లేనపుడు పచ్చిరొట్ట పైర్లు జనుము, జీలుగ, పిల్లి పెసర పెంచుకొని 50 శాతము పూత దసలో ఉన్నపుడు భూమిలో కలియ దున్నాలి.

సేంద్రియ ఎరువులు:

4–6 వారాలకు ముందు ఎకరాకు 10 టన్నుల పశువుల ఎరువు లేదా 5 టన్నుల బాగా ఆరిన పొడి ఫిల్టర్ మడ్డి వేసి కలియ దున్నాలి. నత్రజని నందించే జీవన ఎరువులైన అజటోబాక్టర్ 2 కిలోలు ఎకరాకు లేదా అజోస్పైరిల్లం 4 కిలోలు ఎకరాకు 500 కిలోల పశువుల ఎరువులో కలిపి 2 దఫాలుగా నాటిన మూడవ రోజున సగభాగం నాటిన 45 వ రోజున మిగిలిన సగభాగాన్ని వేసుకోన్నట్లితే నత్రజని ఎరువుల్లో షుమారు 25 శాతం వరకు తగ్గించుకోవచ్చు. అలాగే ఎకరాకు 4 కిలోల ఫాస్ఫో బాక్టీరియా ముచ్చెలు నాటిన తరువాత ఆరవ రోజున జివ తడి ఇచ్చేముందు వేసుకుంటే భాస్వరపు ఎరువుల్లో షుమారు 25 శాతం వరకు ఆదా చేయవచ్చు.

పంట మొదటి నాలుగు నెలల్లో బాల్యదశ ఆరు రోజులకొకసారి, పక్వదశలో నవంబరు నుండి చెఱకు నరికే వరకు మూడు వారాలకొకసారి నీరు పెట్టాలి. బిందు సేద్యపద్ధతి అవలంభించడం వలన పరిమిత నీటి వనరులను పొదుపుగా వాడుకోవచ్చును జంట పాళ్ళ పద్దతిలో 2.5ల3.5 చెరుకు సాగు చేసినప్పుడు, బిందు సేద్యపద్ధతి లో ఖర్చును తగిన్చుకోవచ్చును. నీటి ఎద్దడి పరిస్థితుల్లో చెరుకు నాటిన 3 వ రోజు ఎకరాకు 1.25 టన్నుల చొప్పున చెత్త కప్పటం ద్వారా భూమిలోని తేమ త్వరగా కోల్పోకుండా నివారించడంలో బాటు కలుపు, పీక పురుగుల ఉదృతి తగ్గించవచ్చు . ఈ యూరియా, మ్యురేట్ ఆఫ్ పోటాష్ 2.5 శాతాన్ని పైరు మీద పిచికారి చేయాలి . చెరువుల క్రింద వర్షాధారంగా సాగుచేసినపుడు, చెఱకు తోటకు బాల్య దశలో మొదటి తడిపెట్టిన 30 రోజులకు రెండవ తడిని పెట్టడం మంచిది వర్షాకాలంలో తోటల్లో నీరు నిల్వకుండా చూడాలి. మురుగునీటి కాల్వల ద్వారా గాని, నత్తగుల్ల లేదా ఆర్కిమెడిస్ సు ద్వారా నీటిని త్వరగా తీసివేయాలి. సాగునిటిలో లవణాల సాంద్రత అధికంగా ఉన్నపుడు 2 మి.లీ మోస్లు సెం.మీ.కు, సోడియం కార్బోనేట్ అవశేషం లీటరు కు 5 మి.లీ ఉక్కివలెంట్ల కన్నా అధికంగా ఉన్నపుడు పంచదార దిగుబడులు గణనీయంగా తగ్గుతాయి.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101